గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

Prop. R. R.

సంపుటము — ● — తారణ సం. ఆషాఢ బ. — సోమవారము ● సంచిక

ఎగిరివచ్చే బాంబులబాధ చిన్నదిగాదు

పనిలేనివారంతే లండన్ విడిచిపెట్టవలసింది

శ్రీ ప్రభుసాన్నిధ్యం

ఆగస్టు తీర్మానం రద్దుకానేరదు

ఈయుద్ధం ప్రజాయుద్ధంకాదు

ముసలిగాంధీని ఎవ్వరూ మోసగించలేరు

మహామాత్యుని ఉద్యోగం

పరలోక మార్గణ యంత్రం

గోలకొండ పత్రిక

తారణ సం॥ర ఆషాఢ బ ౫ సోమవారము

ఆర్యన్ కాలేజి

ఒక స్థానిక ఉర్దూ వారపత్రికలో ఈ క్రింది విధమగు ప్రకటన చూస్తున్నాము

"ఆర్యన్ కాలేజి స్థాపనమైనది. దానిని నాగపూరు విద్యాపీఠముతో లంకెపెట్టినాము. బరారు మండలములోని బాసిం అను స్థలములో ఏర్పాటైనది. అది (నిజాం రాజ్యములోని) హింగోలికి ౫౫ మైళ్ళ దూరములో ఉన్నది. బీరారులోని దగుటచేత సర్కారీ లెక్కకు అది నిజాం రాజ్యములోనిదే! అందు ఇంటర్, బి ఏ. తరగతులేర్పాటైనవి. వాటిలో ఇంగ్లీషు, మరాటీ, సంస్కృతం, తెలుగు, ఉర్దూ, సైన్సు, లెక్కలు, చరిత్ర మొదలగునవి చెప్పింతుము. వివరాలకు ఆర్యన్ కాలేజి కార్యదర్శి, దత్తాత్రేయ ప్రసాదు వకీలు (సుల్తాన్ బజారు హైదరాబాదు) గారిని విచారించేది"

దీనినిబట్టి యీ వ్యవహారమంతా మన హైదరాబాదునుండియే జరిగినదనియు, ఆర్యన్ కాలేజీకి ఉత్పత్తిస్థానము హైదరాబాదేయనియు, కాలేజి బాసింలో ఉన్నా దాని ఆఫీసు హైదరాబాదు నగరములో ఉన్నదనియు, స్పష్టమే.

దత్తాత్రేయ ప్రసాదుగారు హిందువు. ఆర్యసమాజ నాయకులు. వకీలు. హైదరాబాదు ముల్కీ. వీరు కళాశాల స్థాపనమునకై మన రాష్ట్రం పొలిమేర వరకు వీలుపోవలసివచ్చెను? మన ఉస్మానియా విద్యాపీఠముండగా దానిని కాదని పొరుగింటి నాగపూరు విద్యాపీఠాన్ని ఎందుకాశ్రయించిరి? అని ప్రశ్నములు బయలుదేరక మానవు. వాటికి సరియగు కారణాలున్నవని అందరికిన్ని తెలియదు.

రెండేండ్లక్రిందట హైదరాబాదులో కళాశాలలను ప్రజలే స్థాపించుకొందుమనియు, వాటికై సెలవియ్యవలెననియు కొందరు కోరియుండిరి. అందుకు ప్రభుత్వమువారు సెలవిచ్చియుండలేదు. ఉస్మానియా విద్యాపీఠం యూనివర్సిటీ రమనియు, దానికి ప్రైవేటు కళాశాలలు లంకెవేసుకొనుట అపచారమగుననియు, శ్రీ మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి "ఛార్టర్" ప్రైవేటు కళాశాలల నంగీకరించదనియు తెలిపి ప్రభుత్వమువారు సెలవు నిరాకరించియుండిరి. అంటే కాలమింకా పరిపక్వముకాలేదు. ప్రభుత్వానికింకా అనుగ్రహం కలుగలేదు.

ఉస్మానియా విద్యాపీఠమేర్పడిన తర్వాత కొల్లలుగా విద్యార్థులు తయారైనారు. ఇటికెల భట్టీలోని ఇటికెలవలె మెట్రిక్యులేషనువారు సిద్ధమైరి. ఒకదిక్కు నిజాం కళాశాలలో స్థానాలు దొరకుటలేదు. అది మున్నూరువారికే ప్రత్యేకింపబడినది. మున్నూటికి మించినవారికందు స్థానములేదు. ఇంకొక దిక్కు రాష్ట్రకళాశాలలో స్థలము చాలక వచ్చినది. ప్రపంచములో ఎక్కడాలేని అపురూపపు మహాసౌధాలతో విభ్రాజమానమై కోట్లకొలది ద్రవ్యము బంగ్లాలమీదనే స్వాహా చేసినట్టి ఉస్మానియా విద్యాపీఠములో విద్యార్థులకు స్థలము లేదట! మరి విద్యార్థుల గతేమి కావలెను. ఒకదిక్కు మన రాష్ట్రములోని విద్యాస్థానము భారతదేశపు విద్యాపటములో అడుగున నున్నదని విచారపడుతున్నాము. ఇంకొక దిక్కు సిద్ధమైన విద్యార్థివర్గానికి స్థానము లేదంటున్నారు. ఈ సంవత్సరము కళాశాలలలో స్థలముదొరకని మెట్రికు విద్యార్థులు ఇంచుమించు ౮౦౦ మంది ఉన్నారని వింటున్నాము. ఒక్క విద్యార్థికికూడా స్థలం లేదంటే ఉస్మానియా విద్యాపీఠానికి అపకీర్తి అని అంటాము. కోట్ల వ్యయముచేసిన విద్యాపీఠములో ఈ రాష్ట్రం యువకులకు స్థానం లేదంటే ఏమన్నట్లు? ఉస్మానియా విద్యాపీఠమునకు సంపదరీ బిల్డింగులకని ౨౦ లక్షలు వ్యయముచేసి వాటిని పడగొట్టుటకై ప్రభుత్వాజ్ఞకాలేదా? ఇప్పుడుకూడా ఈ క్షణములోకూడా సెక్రెటేరియట్ బిల్డింగులకట తాత్కాలికం భవనాలకట ౨౦ లక్షలవరకు వ్యయము చేస్తున్నారు- వాటిని యుద్ధానంతరం ధ్వంసముచేసి పక్కా బంగ్లాలు కట్టుతారట! ఈ తొందరలో రెండంతల కూలీయిచ్చి కట్టించుచున్నారుకదా! వీటికి పైకం ఎక్కడిది? మరి విద్యార్థులకై స్థలము లేకపోవుటయేమిటి? వారి సౌకర్యము లెందుకు విచారించలేదు.

అమ్మపెట్టదు అడుక్కో నియ్యదు అన్నట్లుగా ప్రభుత్వమువారు ఏర్పాట్లు చేయలేకుంటే ప్రజలు చేయదలచిన వాటికి సెలవియ్యవలెను. సహాయమియ్యవలెను. అటుచేయక రాయల్ ఛార్టర్‌లో సెలవుమాట లేదని తర్కించుటయేమిటి? రాయల్ ఛార్టరులో మార్పు కానేరదా? ప్రియమైన ప్రభువుగారి ప్రియమైన ప్రజలకొరకు ఛార్టరులో మార్పు చేయుట కష్టమా? సుల్తానుల్ ఉలూమ్ బిరుద విఖ్యాతులైన శ్రీ ప్రభువులుంగారు అడిగినక్షణమే ఛార్టరులో కావలసిన మార్పులుచేస్తారని మేము గట్టిగా నమ్ముతాము. కాదనువారెవరైన ఉందురా? ప్రజలకు ఇంటిలో మన్ననలేదనీ, పరస్థలాలకువెళ్ళి వారు యాచించిరనీ, అచ్చటనే వారు అనుగ్రహింపబడిరనీ వినుటకు ఏ రాష్ట్రాభిమాని కూడా పసందు చేయడు. హైదరాబాదు ప్రభుత్వమువారీలోపాన్ని తత్క్షణమే తొలగించి విద్యాభివృద్ధికి తోడ్పడుదురుగాక. దత్తాత్రేయ ప్రసాదు వంటివారి కృషిపై బిరారు పొలిమేరలోనో కాక యీ రాష్ట్రములోనే జరుగునట్లు వాతావరణము మారుగాక.

హైదరాబాదు ఆంధ్ర విద్యార్థి మహాసభ

తేది ౫-౭-౪౪

హైదరాబాదు ఆంధ్ర విద్యార్థి మహాసభ [illegible] సంవత్సరము ప్రారంభము అవుచున్నది. ఆంధ్రభాష, సంస్కృతి అభివృద్ధికై పాటుపడుచు ఆంధ్రవిద్యార్థుల హక్కులను కాపాడుచు వారికి సాంస్కృతిక కార్యములు కలిగించు నుద్దేశముతో ఈ సంస్థ నాలుగు సంవత్సరముల క్రింద స్థాపింపబడినది. పాఠశాలలలో కళాశాలలలో ప్రభుత్వ సంస్థలలో ఆంధ్రభాషకు తగుస్థానము కలిగించుటకు ఈ సంస్థ పాటుపడుచున్నది.

ఆంధ్ర విద్యార్థులలో జాగృతి ఐకమత్యము కలిగింప, హైదరాబాదులోని ఆంధ్ర విద్యార్థుల ఏకైక సంస్థయగు యీ మహాసభలో ఆంధ్ర విద్యార్థి సోదర సోదరీ మణులు కరుడు సభ్యులుగాచేరి సంస్థయొక్క అభివృద్ధికి సహాయము పడవలెనని కోరుచున్నాను.

ఇట్లు

బొల్లెంపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి.

[ఈ సంస్థ కార్యాలయము ఎక్కడ? గో.-ప.]

భువనగిరి తాలూకా ఆబీ పంటలెవీ ధరలు

౨౭-౭-౪౪

భువనగిరి తాలూకా ఆబీ పంట లెవీకై తెల్లజొన్నల అధిక సర్కారు రూ. ౧౫-౦-౦ పచ్చజొన్నల ధర రూ. ౧౪ కిచిడీ సాంబల ధర రూ. ౧౫-౦ పాలసన్నల ధర రూ. ౧౬-౦-౦ ఇతరదొడ్డువడ్లకు ధర ౧౨ రూ. ప్రభుత్వముచే ధరలు పెంచబడినట్లు నిర్ణయింపబడినవి కాని రైతులకు కిచిడీసాంబల్ల ధర పల్లాకి ౧౧ రూ. తగ్గించి ఇవ్వబడినవి. జొన్నలకు ధర పల్లాకి ౨ తగ్గించి రూ. ౧౧ మాత్రమే ఇవ్వబడిన [illegible] విచిత్రము ఏ మాత్రము తెలియక లేదు. ప్రభుత్వమువారు వడ్లు ఆబీపంటలో ప. ౧ కి రూ. ౧-౮-౦ పెంచినందుకు రైతులకు తెలియనే తెలియదు. ఈ తాలూకాలో ఇతరరకముల ధరలు ప్రభుత్వముచే పెంచబడిన ధర పొందలేరు.

తాబీ పంటలెవీ రేట్ల సందర్భమున ప్రభుత్వము రకముల ధరలకు ప. ౧ కి రూ. ౫ ౦-౦ పెంచినామని ప్రకటించినారు. ఆ లెక్క ప్రకారము పాలసన్నల ధర ౧౭ రూ. ౧౨-౦ అయినను రైతులకు పాలసన్నలకు రూ. ౧౬-౦-౦ ఇతర దొడ్డువడ్లకు ౧౩-౦-౦ మాత్రమే ఇవ్వబడుచున్నవి ప. ౧ కి ౧-౦ ఎందుకు తగ్గించి ఇస్తున్నది. రైతులకు తెలియదు. ప్రభుత్వంవారు ఒక చేతితో ధరలు హెచ్చించి రెండవ చేతితో హెచ్చించబడిన ధరలను తమ యిష్టానుసారము స్థానికాధికారులు తగ్గించి ఇచ్చుచున్నందున వలన రైతులలో అసంతృప్తి వ్యాపించుచున్నది.

జొన్నలు ప ౧ కి రూ. ౧౧ లెవీధరలకు తగ్గించి రైతులవద్ద తీసుకొని సహాజంగా ఎక్కువ దామాకు ధరలకు అమ్మి మరల రైతులకు అమ్మించుట ఏపాటి న్యాయము అని ప్రజలు అడుగుచున్నారు. ప్రజలవద్ద ప ౧ కి రూ ౧౧ ఎక్కువకు కొని బజారులో రూ. ౨౦ వరకు అటె్ట్టిధాన్యము ప్రభుత్వము అమ్మించుచున్నందు వలన అసంతృప్తికి కారణమగుచున్నది.

శ్రీ పం. చి ను. వీరభద్ర శర్మగారు

శ్రీ పండిత చిదిరెమరము వీరభద్రశర్మగారు [illegible] కారణము [illegible] స్వర్గస్థులైరని తెలిసినది. మన యాంధ్రభూమినిగూర్చియు ఆంధ్ర సారస్వతమును గూర్చియు వారు [illegible] పొగ్గాను సమయమునకే ఈ దేశము [illegible] వచ్చినది. ఐనను వారియాంధ్ర భాషాభిమాన [illegible] నిరుపమానమైనది. కావున వారి [illegible] ఆంధ్రసరస్వతి నారాధించుచున్న [illegible] కాశీపీఠము నాంధ్రమునారోపించుట [illegible] సుప్రసిద్ధ పండితులగు శ్రీ శర్మగారి [illegible] సందర్భము [illegible] సంతాపము [illegible] మిక్కిలి యావశ్యకమని [illegible] మన సారస్వతప్రియులు గమనించుదురుగాక-

ఎ. వి. రావు

మల్కపేట

లక్ష్మణరాయ స్మారక సంచిక

కీ॥ శే॥ కొమఱ్ఱాజు లక్ష్మణరావు గారి వర్ధంత్యుత్సవ [illegible] జూలై ౧౩వ తేదీనాటికి లక్ష్మణరాయ స్మారకసంచిక ప్రచురింపవలెనని, ఆంధ్ర [illegible] సంఘమువారు ప్రధానమైన ఉద్దేశము [illegible], కాని, కాలవ్యవధి చాలనందున లక్ష్మణరావుగారి మిత్రులు, సమకాలికులును మాకు [illegible] అభిప్రాయమును తెలిపియుండుట చేత, స్మారకసంచిక ప్రచురణమును జూలై నెలాఖరు [illegible] వాయిదా వేయుచుంటిమి. మా సంఘమువారు [illegible]. సమగ్రమైన స్మారక సంచిక [illegible] మా ఉద్దేశ్యము కాబట్టి సంచికకు [illegible] సత్వరముగా సహృదయులు [illegible] ఆశిస్తున్నాము. సంచికా [illegible] నిరాశ [illegible] పంపించువారికి మా కృతజ్ఞతలు తెలుపుచున్నాము.

[illegible] పేట, బెజవాడ. ౧౮-౭-౪౪.

ఇట్లు

చదలవాడ పిచ్చయ్య

ఆంధ్రరాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘము.

కార్యాలయము మార్పు

[illegible] నివాసము కార్యాలయము [illegible] నుండి [illegible] బజారు [illegible] మార్చబడినది.

[illegible] ఎక్కడనిచి డి [illegible] రాతంలో హెచ్చి పడదని హైదరాబాదు [illegible] తెలుపుచున్నారు-

ఆంధ్రదేశ [illegible] మహాసభ

యిల్లిందువారి ఆహ్వానము

ఈసారి ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ యిల్లిందులోని శ్రీ సీతారామాంజనేయ వర్తకసంఘ గ్రంథాలయముగారి ఆహ్వానమును పురస్కరించుకొని జూలై ౩వ వారములో యిల్లిందుపురమున (సింగరేణి కాలరీసు) జరుపబడునని తెలియుచున్నది. యావదాంధ్ర దేశమునందలి గ్రంథాలయములకు సంబంధించిన యిట్టి మహాసభ మన నిజాంరాష్ట్రములో జరుపబడుటకిదియే ప్రథమము. ఇందుకు యువకోత్సాహకులును, భాషాసేవకులునగు శ్రీయుత ఆకుల లక్ష్మీనారాయణ, కోదాటి నారాయణరావు గారలు ముందంజవేసి, ఆ మహాసభ నిటకాహ్వానించి, ఆహ్వాన సంఘ మేర్పరచి సకల ప్రయత్నములు లొనరింపబోవుచున్నారు. వెనుకబడియున్న మన్నెప్రాంతములో అపురూపముగ నిట్టి మహాసభ సమావేశమగుచుండుట నూతనోత్సాహము నకును, విద్యావైజ్ఞానిక ప్రబోధమునకును హేతుభూతమగును గాని అధికవ్యయ ప్రయాసలుకూడ కాగలవు. ఈ కార్యభారము యొక్క యిల్లిందువారిపైనను, పూనుకొన్న ఒకరిద్దరిపైనను యుంచుట ధర్మము గాదు మనజిల్లాలమందలములో అందు ముఖ్యముగ. యిల్లిందు, ఖమ్మంమెట్టు, మధిర, మానుకోట, పాల్వంచ, ఓరంగల్ తాలూకాలలోని గ్రంథాలయములు, గ్రంథాలయసేవకులు, గ్రంథాలయోద్యమాభిమానులు ఆహ్వానసంఘమునందు చేరి యథోచిత సహాయ సంపత్తుల సమకూర్చి తోడ్పడినచో యీ మహాసభ జయప్రదముగ నెరవేర్చి నామము ప్రతిష్ఠను రాష్ట్రమునకు దక్కగలదు. ఆహ్వానసంఘము వారు పలుతావులందు పర్యటన చేయుచున్నారు వ్యక్తులకూడ తక్కువగానున్నది. గనుక ఆంధ్రమహాసభ తెల్లరీకరణమున సాయపడుటత్యవసరము. ఈ గ్రంథాలయమహాసభకు, మన నిజాంరాష్ట్ర గ్రంథాలయోద్యమస్థాపకులును, నిజాంరాష్ట్ర ఆంధ్రోద్యమజనకులగు, శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారి నధ్యక్షులుగా [illegible] సూచించుచున్నాను,

కో. వేం. రా. ల. నా. శర్మ,

[illegible]

ఆంధ్రవిద్యాలయము

౧౭ జూలైనుండి ౨౫ జూలైవరకు ఈ క్రింది దాతలు నెల చందాదారులుగా చేరినారు.

హైదరాబాదు సిద్దంబరుబజారులోని వ్యాపారస్థులైన యీ క్రిందివారు నెలకొక ౧ రూ॥ చందా ఇచ్చుట కంగీకరించి మొదటినెలది యిచ్చినారు.

శ్రీ దబ్బడి భూమయ్య నారాయణగారు, శ్రీ సముద్రాల చంద్రయ్యగారు, శ్రీ [illegible] జగ్గయ్యగారు, శ్రీ కీసరి సత్తయ్యగారు, శ్రీ [illegible] సుబ్బయ్యగారు, శ్రీ పలిదె [illegible] గారు, శ్రీ పాంద్ర పుండరీకంగారు శ్రీ బిజ్జా వీరయ్యగారు, శ్రీ కొన్యాల బుచ్చయ్యగారు [illegible] బాలయ్యగారు, శ్రీ కాటూరపు వెంకయ్య మల్లయ్యగారు శ్రీ వేలూరి వీరభద్రయ్యగారు (ఫర్మా) అమ్మవంగి [illegible] గారు (బేగంబజారు)

పైదాతల నందరిని శ్రీయుత కీసరి సత్తయ్యగారు చందాదారులనుగా చేర్పించి చాలా సహాయపడినారు. వారి అభిమానము, ప్రసన్నత చాలా ప్రశంసనీయములు. వీరందరినద్దను [illegible] శ్రీయుత గొల్యాల వెంటయ్యగారును శ్రీ బూ. రామకృష్ణరావుగారున్నూ వెళ్ళి సహాయపడిరి, వీరిద్దరు శ్రీయుత డాక్టరు పీ. కే. [illegible] గారిని కలిసిరి. వారు సంవత్సరానికి ౧ [illegible] చందా యిత్తుమని వెంటనే ౧ రూ॥ తెచ్చియిచ్చిరి,

శ్రీ రాజయ్య మల్లయ్యగారు (ఉస్మాన్‌గంజి) శ్రీ బట్టు కిష్టయ్యగారి నారాయణగారు (ఉస్మాన్‌గంజి) దాతలు, గ్రామవాసులగు శ్రీ ఏస్గు రామచంద్రారెడ్డిగారు నెలకొక రూ॥ చందా యిచ్చిరి, [illegible] లోని రెడ్డిగారు సంవత్సరంచందా ౧౨ రూ॥ ముందరే యిచ్చివేసిరి, ఈ [illegible] శ్రీ [illegible] సేతయ్యగారు చేర్పించి సహాయపడిరి, శ్రీ [illegible] గుప్తగారిద్వారా శ్రీ రామయ్యజోషి గారు ([illegible] రాబాదు) నెలకొక రూపాయి ప్రకారం చందా యిచ్చినారు- శ్రీయుత యం. రామారెడ్డి ([illegible] గూడా) గారు నెలకొక రూపాయి [illegible] కాక ౨౫ రూ॥ విరాళమున్నూ అనుగ్రహించిరి, శ్రీ పి. వెంకటస్వామిగారు (మొజ్జంజాహి [illegible] మార్కెటువద్ద) నెలకొక రూపాయి చందాదారులైనారు.

పైదాతలకందరికిన్ని సహాయపడిన, ప్రోత్సాహకులకు అందరికిన్ని పాలకవర్గం వారు కృతజ్ఞులైయున్నారు.

[illegible] ప్రతిపటన

[illegible] తా॥ వరంగల్ తేది ౫-౭-౪౪ న [illegible] గ్రామములోని నారిపుండ్ల బాధను గూర్చి ౨౫ [illegible] తేది గోలకొండపత్రికలో ప్రకటించియుంటిని [illegible] వరంగల్ నుండి ఆంధ్ర [illegible] కమిటి కార్యదర్శి యగు [illegible]. [illegible] ఇచ్చటికి అరుదెంచి గ్రామ [illegible] ౫-౭-౪౪వ తేదిన గ్రా[illegible] సంఘమును స్థాపించినారు.

[illegible] మా గ్రామము బాధను ఆరోగ్యశాఖ [illegible] దృష్టికి తేగలిగెను. ఆరోగ్య శాఖవారు [illegible] నిరోధనమునకై శ్రద్ధతో కొన్నివిర్రాప్ [illegible]చున్నారు. ౧౨-౭-౪౪వ తేది అసిస్టెంట్ [illegible] ఆఫీసరుగారు మరియు లోకల్ ఫండు [illegible] గారు ఇచ్చటికి విజయము చేసినారు [illegible] ప్రజలు నీరు త్రాగు భావిని పరీక్షించి ఇది [illegible] ఆయనకున్న [illegible] క్రిములు భావి [illegible] దీనిలోనికి దిగుటమాని [illegible] భావిలోనిక్రిములు పోవుటకై [illegible] చెప్పినారు. లోకల్ ఫండ్ [illegible] గారు ౧౩౫౪వ ఫసలీలో ఒక [illegible] ఏర్పాటుచేయుదుమని తెల్పి [illegible] గ్రామమునకు ఒక [illegible] మేము విన్నవించుకొంటిమి, అం[illegible] గారికి నివరస్థానము పెట్టుకొండని చెప్పి [illegible] ౧౫-౭-౪౪వ తేది ఉదయం [illegible] గారు వచ్చి గ్రామపారిశుధ్య [illegible] గ్రామాధికారులను గ్రామపరిశుద్ధత [illegible] చూపవలయునని చెప్పినారు, [illegible] మాసము క్రితము (౨౦) [illegible] ప్రవేశించిన భావిలోదున్న [illegible] హెల్తు ఇన్స్పెక్టరుగారు మందు [illegible] ఇదిరోజు మధ్యాహ్నము అసిస్టెంటు హెల్తు ఆఫీసరుగారు లారీలో సున్నము తెచ్చి [illegible].

[illegible] గ్రామమునుండి నీరు తీసికోరాదని హెల్తు ఇన్స్పెక్టరుగారు చెప్పియుండిరి; కాని వేరే [illegible] ప్రజలువిధిలేక అదే భావినీరు [illegible], ప్రభుత్వమువారి ౨౦ రూపా[illegible] ఆరగాము నీరు స్నానం [illegible] సరిపోవుటలేదు.

[illegible] ౪౪ తేదిన తాలూక్దారుగారికి [illegible] బావులవిషయమై దరఖాస్తు [illegible] తాలూక్దారుగారు బావులకై యే [illegible] హెల్తుఆఫీసరుగారు [illegible] నిర్మించుటకై వ్రాయుమ[illegible], గ్రామస్థుల ఐక్యతతో సహకారము [illegible] గ్రామోద్ధరణకై ఒక డాక్టరును ప్రత్యేకముగా నియమింపుమని హెల్తు ఆఫీసరుగారు చెప్పినారు గ్రామములోని ముఖ్య [illegible] ఆరోగ్యశాఖవారి అభిప్రాయానుసారము [illegible] చూపుటకై నిర్ణయించుకొని డాక్టరు [illegible] వైద్యశాల యేర్పరుచుగోవు [illegible] హెల్తుఆఫీసరుగారి [illegible] ౫-౭-౪౪వ తేదిని తెల్పనిశ్చయం [illegible] తర్వాత-

ఇట్లు

కో- వీరాచారి

[illegible] గ్రామసేవాసంఘ కార్యదర్శి

కావలయును

[illegible] బాలికా [illegible] నల్లగొండ [illegible] ఉపాధ్యాయులు కా[illegible], వేతనము యోగ్యతబట్టి నిర్ణయించ[illegible] సామర్థ్యమిక పరీక్షలో ఉత్తీర్ణులై [illegible] యోగ్యతను పత్రములతో [illegible] కార్యదర్శికి ౧౫ఆగస్టువరకు [illegible] పంపవలయును, హిందీ [illegible] వచ్చినవారికిని, భార్యాభర్త లిద్దరు [illegible] వారికిని ప్రాధాన్య మివ్వబడును.

కరీంనగరం లెవీధాన్యం గోదాములవద్ద రైతుల ఇబ్బందులు

ఆం. మ. స. కరీంనగరంజిల్లాసంఘంవారి కార్యక్రమము

కరీంనగరం ౩౦జూలై

ఈనెల ౧ అమర్దాదు ౧౩౫౩ ఫ నుండి కరీంనగరంజిల్లా లెవీధాన్యం గోదామువద్ద ఆం. మ. స. జి. సం కరీంనగరంపక్షాన మా ఇతరకార్యకర్తలతోసహా ప్రతిదినం తూకంసందర్భములో దృష్టియుంచుచు తగిన ఏర్పాట్లు చేయుచున్నాము. ఇప్పుడు పల్లెటూళ్ళనుండి గోదాములకు లెవీధాన్యం బండ్లపై రైతులు ప్రతిదినము [illegible] రెండు వందల ఏబది మూడువందలవరకు తీసుకొని వచ్చుచున్నారుకాని ఈబండ్లధాన్యం తూకంచేసు [illegible] సందర్భంలో ప్రభుత్వవైపునుండి [illegible] కనిపెట్టుటకు ఏలాటి ఏర్పాట్లులేవు. మొత్తం భారము లోకల్ యూనిటుట్ [illegible] వదలిపేయబడినది. ఈకారణంచేత లోకల్ యూనిట్ నౌకర్లు తమయిచ్ఛగా ప్రవర్తించుచు రైతులను నానాఇబ్బందులపెట్టుటకు కారకులైనారు.

౧. ధాన్యంతూముటకు [illegible] (తాటులలో) మూడు తూకబాట్లు ప్రతిబాటు (౫౬) పౌనులుగలదివేసి మొత్తం (౧౬౮) పౌనులు [illegible] ది (౧) శేరుతీసివేసి (౭౦) శేర్లని తూకముచున్నారు పైపౌనులు మొత్తాన్ని శేర్లుచేసిన (౭౨) శేర్లగును. వీటినుండి [illegible] శేరుపోగా (౭౧) శేర్లుండును. వీటిసేకపు [illegible] (౭౦) శేర్లగా లోకల్ యూనిటువారు చెప్పుచున్నారు. [illegible] కానిని చూచుటకు [illegible] తూనికలు లేవు.

౨. ధాన్యముతూచుటకు అవకాశముగొనకపై లేక రోడ్డుపై ధూళిమూగియుచుండ [illegible] నిర్లక్ష్యంగా పోయుచున్నారు, ఈకారణం చే ధాన్యం [illegible] భాగంలో మట్టి [illegible] కలియుచుండును. [illegible] నిర్ణయములో తగ్గుపెట్టుచుందురు మరియుకొంత ధాన్యము మట్టిలో కలసిపోవును, ఆధాన్యం [illegible] లేదనే నెపముతో తిరుగంపివేయుదురు. ఈధాన్యా రైతు ప్రోగుచేసుకొనక ఉండే నాల్గువైపుల [illegible] చుట్టిపేయుదురు, మరికొందరు రైతులను నానావిధమాలపెట్టుచు ధాన్యం ప్రోగుచేయకొందురు, నీళ్ళు నచ్చటినుండి తెచ్చు [illegible] నిరోధించుటకు ఏలాటి ఏర్పాట్లు లేవు. [illegible] ఎవరైన నిరోధించినను ఆగక ప్రోగుచేసికొందురు, ఈవిధంగా మిగిలినధాన్యం చాలాభాగం రైతుచేతికిరాకుండానేపోవును.

౩. ధాన్యం తూకంచేసినతర్వాత ఒకపేళ ధాన్యం బస్తాలపై చల్లగా కొన్నిశేర్లుధాన్యం మిగిలినప్పుడు చిన్నతూనికబాట్లు లేనందున సాగుతో ధాన్యం త్రిప్పివేయుదురు. లేదా చిన్నరేకుచిప్పలతో అంచనగా కొలుచుకొందురు. దీనివలన ధాన్యం ఎంతో [illegible] తెచ్చి మళ్ళితీసుకొనిపోలేక నష్టమేలేక సరియైన తూకమూలేక నష్టపోవుచున్నారు.

౪. బండ్లు వీక్రమంగా గ్రామాలనుండి వచ్చినా వాటిని గ్రామాలవరుసక్రమంగా బెట్టుటలేదు, దీనివలన తూకంవద్ద రైతులు ముందర పేయుటకును వారిధాన్యం ముందర తూచబడుటకు, పరస్పరం తగవులు పెట్టుకొనుచుందురు. మరికొంత తూకంవద్ద ఒకపూరిబండ్లు తూచుచున్నపుడు, రెండోపూరిబండ్లు [illegible] దీనివలన తూచబడుచుండేపూరి పూర్తిబండ్లు తూకం [illegible] టకు అటుగా [illegible] తో తూకం మానివేయుచును దీనివలన [illegible] బండ్లు [illegible] దినములలో రెండు మూడుదినములు ధాన్యం తూకంగాక పడియుండవలసి వచ్చుచున్నది. ముఖ్యంగా ఈ [illegible] వలన మొదటనిచ్చిన గ్రామాలవారిబండ్లు వెనుకకువచ్చిన గ్రామాలబస్తా మొదట తూచబడును. మరియును రైతులు తమతమ [illegible] ధాన్యం మొదట తూచుకొనుటకు లోకల్ యూనిట్ నౌకర్లను సంతోషపెట్టవలసి వచ్చుచున్నది. ఇట్టిదే 3 అమర్దాదు ౧౩౫౩వ [illegible] గ్రామం రైతు దరఖాస్తుద్వారా [illegible] మొర [illegible] ము. ఈ [illegible] లో నేను లోకల్ యూనిటు వారినిగూడ [illegible] చెప్పితిని కాని వారు ఇట్టి ఏర్పాట్లుచేయుట [illegible] ధ్యతకాదని పూర్తిగా నిరాకరించిరి. [illegible] త్వరమే [illegible] ఒకేయుల్లు [illegible] ధాన్యం [illegible] వలన ఒకచోట [illegible] బడజాలదు.

నాకు ౬ అమర్దాదునాడు [illegible] గోదాములలోని ధాన్యంపై [illegible] సుకబడెను. [illegible] ప్రమాదక్రొత్తతతో [illegible] లలోను ఏలాటి [illegible] ప్రయత్నములేదు. [illegible] ప్రాంతములోనే అగ్నిప్రమాదము [illegible]

ప్రొప్రయిటరు [illegible] చెప్పబడునపుడు [illegible] నెల 3 అమర్దాదు ౧౩౫౩ఫ నాడు డిస్ట్రిక్టు కాంట్రోలు సప్లై ఆఫీసర్‌తో కలిసితిని. నేను ఆం. మ. స. యొక్క యీసహాకారాన్ని ప్రశంసించిరి. [illegible] టనే పైఇబ్బందులను తొలగించుటకు లోకల్ యూనిటువారికి [illegible] మరియు [illegible] గలవాండ్లతో కలిసి [illegible] చెప్పుటకు నుడివిరి. ఇవ్వటికి లోకల్ యూనిటు ఉద్యోగుల విధాన [illegible] ఏలాటిమార్పురాలేదు. లేక ౦౦ నెల ౧-౨ దినములనుండి పడియున్న బండ్లను మాత్రం మొదట తూచుకొనే అవకాశమిచ్చుచున్నారు. [illegible] వచ్చుబండ్లను తూచుకొనుటలో [illegible] నడుపుచున్నారు [illegible] లోకల్ యూనిటువారి [illegible] నౌకర్లను [illegible] ప్రభుత్వాలు [illegible] సములలో మార్పులేదు.

౧౩ అమర్దాదు ౫౩ ఫ [illegible] బండ్లను తూచుకొనేసమయమున [illegible] గుడియన్ అధికారులతో [illegible] ధాన్యం ఎప్పు [illegible] చూపించనూ [illegible] తూచకేమ- లోకల్ యూనిటు నౌకర్లతో [illegible] రైతులకు [illegible] యెనే [illegible] తూక [illegible] చెప్పితిని

(సశేషం) ఇట్లు

పి. ప్రభాకర రావు

ఆ. మ. స. కరీంనగరం జిల్లా సం. కార్యదర్శి

బట్టలనేకరుల సంఘపు నియామకము

మహబూబునగరం ౭౬-౭-౫౩

మొన్న [illegible] ౫౩ ౧౦౯న స్థానిక ఓక్సు టయిక్ [illegible] గారు కనికె శంకరప్పగారి అంగడిలో బట్టలనేకరుల నందరిని సమావేశముచేసి ను [illegible] సంఘమును కలుపించిరి.

[illegible] రామయ్య గుప్తగారు అధ్యక్షులు [illegible] చిన్నకిష్టప్పగారు కార్యదర్శి, కనికె మల్లప్పగారు సహ కార్యదర్శి.

కార్యనిర్వాహక సభ్యులు

కనికె శంకరప్పగారు, [illegible] కెశె సంకప్పగారు, (కోశాధ్యక్షులు) [illegible] మల్లయ్యగారు, జన్న [illegible] కిష్టయ్యగారు: పతంగే [illegible] రాయణగారు, రజా ఆహమ్మద్‌గారు, మద్దూరి చిన్నయ్యగారు, [illegible] గారు. మరియు స్థానిక ఆంధ్ర బాలసంఘపు ఎన్నికలనూ జరిగెను, శ్రీ కృష్ణ రెడ్డిగారు అధ్యక్షులుగాను శ్రీ రంగారావుగారు, కార్యదర్శిగాను, కొందరిని సభ్యులుగాను ఎన్నుకొనిరి,

శ్రీ [illegible] నగరిజనసేవకసంఘము కార్యదర్శి [illegible] కామేశ్వరరావుగారు హైదరాబాదునుండి వచ్చిన కిందట [illegible] సభ. [illegible] స్థానికహరిజన పాఠశాల, [illegible] దర్శించి [illegible] వారికి [illegible] గా [illegible]

దావరీ పుష్కర యాత్రికులకు మనవి

[illegible] నా నివాసస్థానమగు [illegible] కాని పుష్కర [illegible] గాను [illegible] వాడు నా [illegible]

డాక్టర్ [illegible] కృష్ణమూర్తి [illegible] అండ్ సన్సు

రాజమండ్రి, M. S. M.R

ధరలు

రైతుకు నష్టం

గుత్తేదారులకు లాభం

ఖమ్మంమెట్టు జూలై ౨౮

రైతుల వద్ద మిగులు ధాన్యము కార్పొరేషన్ వారు వసూలుచేయు వాటిధరలు పబ్లిక్ మార్కెటును అనుసరించి యివ్వటములేదు. పల్లాకు మొదటి వడ్లకు రు ౬౪ సన్నవడ్లకు రు ౭౦ తగ్గింపుతో ధరలు యిచ్చి సదరువడ్లను ఫ్యాక్టరీ యజమానులకు గుత్తపద్ధతిగా బియ్యము చేసియిచ్చునట్లు ఏర్పాటు చేయుటలో, అన్యాయం జరుగుచున్నది. ఒక పల్లా వడ్లకు ౩॥ రాతుల్ల బియ్యం దిగుబడి యితరఫ్యాక్టరీలలో వస్తూవుంటే, కార్పొరేషన్ వారు పల్లావడ్లకు ౩ తార్ల బియ్యం ౩ అర్ధ తూము యిచ్చునట్టి ఏర్పాటుతో కంట్రాక్టు పద్ధతిగా యిచ్చినందున, కంట్రాక్టు తీసుకున్న కమీషన్ దారులకు పల్లావడ్లకు ౩ రాతుల్ల బియ్యం మిగులుతూ వున్నవి. ప్రభుత్వమువారి దృష్టికి తెచ్చుట ఏమనగా, ధరలనిర్ణయములో మార్కెటులో పబ్లిక గాకొంటూ వున్నరేట్లు, కార్పొరేషన్ నిర్బంధముగా తీసుకొనేరేట్లకు వ్యత్యాసము ప్రతిపల్లాకు రు ౮-౬౪ వున్నది. అందువలన రైతు తన మిగిలిన ధాన్యము మనస్ఫూర్తిగా కంట్రోలునిర్ణయమునకు బద్ధుడై యిచ్చుటకునే అవకాశము జారిపోతూవుంది కార్పొరేషన్ వారు ఏర్పరచిన వడ్లధరలు బియ్యం కంట్రోలు ధరలు ఒట్టి కాదని కనపడుతూ వున్నది. రెండుకంటె కార్పొరేషన్ వారు, ఫ్యాక్టరీ మిషను దారులకు బియ్యం చేయుటకు తక్కువకుగుబడిక గుత్తపద్ధతిలో యిచ్చినందున, వారు యిచ్చుపల్లా ధాన్యమునకు ౩ తార్ల బియ్యం కు అయ్యేధరనుబట్టి వడ్లకు ధర నిర్ణయించినారు. యిది సబబుగాను యితర ఫ్యాక్టరీలు పల్లాధాన్యమునకు ౩ వార్ల బియ్యం దిగుబడి చేస్తూవుంటె, వీరు తమ స్వలాభమునకొరకై ప్రభుత్వమునకు నష్టమును కల్పించుటచే ధరలలో కోత జరిగినది. యిది యంతేయుగాక రైతులలో పెద్దఅందోళనకరముగా బ్రతుకులు లేక, ధాన్యము సరిగా లెక్కలు చెప్పక, చిన్న ఉద్యోగులకు లంచములిచ్చి దాచుట జరుగుతూ ప్రభుత్వ ఉద్దేశ్యములు పూర్తికావడంలేదు. ప్రభుత్వఉద్యోగులలో కొందరికి వ్యాపారానుభవము లేనందున నైపుణ్యము జరిగినదని భావిస్తాను. కొంతునూ కార్పొరేషన్ కమిటి చేసిన రైతుకంట్రాక్టు ఆర్డరులను రద్దుపరిచించి, యితర ఫ్యాక్టరీలలో దిగుబడి ప్రకారం కంట్రాక్టుదారులవద్ద నుండి రాబట్టుకొని, రైతుకు మార్కెటు రేటుప్రకారం యిప్పించుటకై ప్రభుత్వమువారిని కోరుచూ యీ ప్రకటన చేయుచున్నాను.

ప్రెసిడెంటు,
పి. హనుమంతు,
ఆం॥ తా॥ కమిటి ఖమ్మం

కన్యాపాఠశాల

శ్రీ కిషన్‌రావు దంపతులసేవ

తాండూరు.

శ్రీయుత టి. కిషన్‌రావుగారు నల్లగొండలో సుప్రసిద్ధ న్యాయవాదులుగానుండి ప్రజాహిత కార్యములందు ఎక్కువశ్రద్ధ గలిగి యుండిరి. వారు నల్లగొండజిల్లాలో చేసినసేవ, చూపిన ఔదార్యము ప్రశంసార్హముగానుండిన సంగతి ఆంధ్రులు విస్మరించి యుండరు. వారు తమ న్యాయవాది వృత్తిని వదలి తమ ధర్మపత్నీ సమేతముగా ప్రస్తుతము తాండూరులోని కన్యాపాఠశాలను నడుపుచున్నారు. ఈ పాఠశాల ఉపాధ్యాయినులు దొరకని కారణమున సక్రమపద్ధతిపైన నడుపుటలో కార్యకర్తలు నిరుత్సాహులైయుండిరి. అట్టిసమయమున కిషన్‌రావుదంపతులు ఈ కార్యమునకు పూనుకొని పాఠశాల కార్యమును నిర్వహించుచున్నారు. ఈ పాఠశాల విద్యార్థినులసంఖ్య దినదినాభివృద్ధి గాంచుచున్నది. కన్నడము, హిందీ, తెలుగు నేర్పబడుచున్నది. తాండూరు నివాసస్థులగు శ్రీ తిరూపాతప్పగారు సుప్రసిద్ధన్యాయవాదులు, వీరికి విద్యావిషయములందు ఎక్కువ శ్రద్ధగలదు. స్థానికులగు వారి యభిమానమును సంపాదించి అచిరకాలములోనే శ్రీ కిషన్‌రావు దంపతులసేవా ఫలితముగా పాఠశాలకు స్వంత భవనము, మూలధనమునకై తిరూపాతప్పగారు కృషి సలుపుచున్నారు. శ్రీ కిషన్‌రావు హైదరాబాదులోని ఆంధ్రపాఠశాలలను దర్శించి గత సంగతివారము నాడు తాండూరు తిరిగివచ్చిరి.

ఆంధ్రనాయకులగు శ్రీయుత హనుమంతరావుగారు కిషన్‌రావుగారికి పాఠశాలను చూపించుటలో మిక్కిలి తోడ్పడిరి. బాలికోన్నత పాఠశాల ప్రిన్సిపాలుగారగు హనుమంతరావు నాయుడుగారు పాఠ్యక్రమమును జూపించి తోడ్పడిరి.

(విశేఖరి)

గద్వాల రెడ్డిహాస్టలు

రాజాగారిచే ప్రారంభోత్సవము

గద్వాలలో ఒక రెడ్డిహాస్టలు శ్రీ కప్తాను కర్నాటరెడ్డిగారి అధిపత్యముక్రింద నెలకొల్పబడినది. దాని ప్రారంభోత్సవము శ్రీరాజా కృష్ణ రాంభూపాల్‌రావు బహద్దరుగారు ౪ అమర్దాదునాడు సాయంత్రము జరిపిరి. అదినము సభకు స్థానిక ప్రముఖులందరు వచ్చియుండిరి. స్థానిక అధికారులు గూడ వచ్చియుండిరి. రెడ్డిహాస్టలుపక్షమున శ్రీరాజాసాహెబుగారికి సన్మానపత్రమును శ్రీకప్తాన్ సాహెబుగారు చదివి సమర్పించి శ్రీ రాజాసాహెబుగారిని యీహాస్టలునకు రాజపోషకులుగా నుండుటకు ప్రార్థించిరి. అందులకు ఒప్పుకొనుచు శ్రీరాజాసాహెబుగారు జవాబుయిచ్చిరి. తర్వాత సదరుహాస్టలు అన్నిపక్షములవారికి అన్ని వర్గములవారికి యీహాస్టలు సహాయముచేయవలయునని కోరిరి.

ఒక పత్రికలో యీహాస్టలుమీద శ్రీమహారాణి గారికి సవతితల్లి పేమ వున్నదిఅని వ్రాసినారు. ఇది సంపూర్ణముగా అబద్ధము, శ్రీమహారాణి గారి యొక్క కృపాకటాక్షమువల్లనే యీహాస్టలు నెలకొల్పబడినది, త్వరలోనే యీ హాస్టలునకు ప్రతిసాలవిరాళము శ్రీమహారాణి గారివద్దనుండి దొరకగలదని గూడ ఆశవున్నది. ఇక్కడ హైస్కూలు గూడ తెరచినారు. హాస్టలులో యిక విద్యార్థులనుగూడ చేర్చుకొందురు.

వర్షములు

ఇక్కడ వర్షములు చాలతక్కువగ కురిసినవి. అందువలన రైతులు విత్తనములు వేయులేదు.

కల్లు వేలం

రెండున్నరలక్ష అధికంగావచ్చెను

౨౬ అమర్దాదునాడు గద్వాల ఆబ్కారి వేలములైసెను, ప్రతిసంవత్సరము వేలంపాటలు రెండుమూడుదినాలు జరుగుచుండెను. కాని యీ తూరి ఒక్కరోజులో పూర్తి యయ్యెను. ఈసంవత్సరము వేలంలో రెండున్నరలక్ష రూపాయిలు అధికముగా ఆగుటచే, కేవలం ఆ బ్కారివల్లనే యీసంస్థానమునకు ఏడులక్షలరూపాయిలు ఆదాయం రావచ్చును.

వనపర్తి సంస్థానం

[స్వ వి.] 30-౯-౫3

కొత్తసుంకాలు

౧. లైసెన్సుకు ౨ అణాలు
౨. లైసెన్సు వినతికి ౮ అణాలు
3. వినతి వ్రాతగానికి ౬ అణాలు

పై సమస్తానములో లైసెన్సు పొందుటకు తాలూకుదారిలో ఏర్పాటుచేయబడినది. యిక్కడ వుండే వుమీదువారలు లైసెన్సుపొందుటకు వచ్చిన వారలలో లైసెన్సుఫారము ఫీజు అని నిర్బంధపెట్టుచు రెండుఅణాలు వసూలుచేయుచున్నారు దరఖాస్తుకు లైసెన్సుపొందుటకు యిచ్చిన ౮ అణాల టికటు అంటించి యివ్వవలెనట. లేనియెడల దరఖాస్తు చెల్లనేరదట. యెందుకయ్యా లైసెన్సు తీసుకొనుటకు టికటు అవసరములేదుకదా అని విచారించే దాతమాత్రం కనపించుటలేదు. లైసెన్సు దరఖాస్తులు వుమీదువారలే వ్రాయవలెనట. ఊరుకువిద్యవచ్చినవారలు వ్రాసుకున్నను ఆరుఅణాలు వుమీదువారలకు చెల్లించవలెనట యిదెంతో శోచనీయము, యిట్టి అన్యాయమైన పనులు జరుగకుండ ప్రభుత్వమువారు తగుచర్య తీసుకొనుట చాలా అవసరము.

ఇంటికితెచ్చిన పైకం ఇంటిపైరవీకి సరిపోయింది

ఇచ్చినసెలవు రద్దు మళ్ళీసెలవుకు ఏడాదినర్థమైంది-ఇంకా దొరకలేదు

(స్వ- వి) నెపూరుగ్రామం 30-౯-౫3 ఫ

పైగ్రామం మహబూబునగరము తాలూకాలో చేరినది, యిట్టిగ్రామంలో రాంగోపాలు సింగ్ అను వక బీదరైతు గతసంవత్సరముక్రిందట గృహము కట్టుటకుగాను తహశీల్ నుండి సెలవుపొంది కట్టుచుండగా కొయిలకొండ పోలీసు మంతజాగారు గృహముకాదు భజనమందిరము కట్టుచున్నాడని తహశీలుకు రిపోర్టుచేసి మరమ్మతు చేయగూడదని తహశీలునుండి హుకుము ప్రసాదించిరి. తాలుకదారిలో మురాఫాచేయగా సంవత్సరముపైకొన్ని మాసములు యింతవరకు పేషీలుమాత్రం వక్రముగా మార్చుచున్నారు. కాని ఫలితంమాత్రం యేమిలేదు. బీదరైతుగృహము కట్టుటకు కనుకూర్చుకున్న డబ్బునంతయు యింటిపరకు ప్రయాణ ఖర్చులకే సరిపోయినది. ముందుగదయేమి తెలపటలేదు.

ఆంధ్ర మహాసభ

కార్యకారిణీ సమావేశము

౨౧-౫-౪౩ సాయంత్రం మొదలై ౨౩-౫-౪౩ వరకు జరిగింది.

ఈ క్రింది తీర్మానములు చేయబడినవి—

ఆచార్య రాయి, భాయి దేవిలాల్ గారిద్దరు లకు సంతాపసానుభూతులు తెల్పబడినవి.

సేల్సుసొసైటీల పేర్లు బలవంతముగా చేర్పబడి వర్తకులకు వత్తిడి కలిగించుచున్నారనియు ధాన్యం సమీకరణ స్థానిక అధికారులను గుర్తించకుండా సేల్సు సొసైటీల చేత జరిపించుచున్నారనియు చాలావరకు సేల్సుసొసైటీలలో కొంతమంది స్వార్థపరుల పెత్తనం ఏర్పడి గ్రామాలలోవారు దీన్నిబట్టి నష్టపడుచున్నారని కొన్ని ప్రాంతములనుండి రిపోర్టులు వచ్చినందున ఈ విషయంలో జిల్లాసంఘాధ్యక్షులకు తగిన వివరములతో రిపోర్టులు తెప్పించుకొని తరువాత నివేదిక తయారుచేసి ప్రభుత్వమునకు పంపవలసినదిగా కార్యదర్శులకు కోరడమైనది.

...   ...

అధికాహారోత్పత్తి ప్రభుత్వసూచనలు

ఆహారధాన్యాల పండించే విస్తీర్ణాన్ని పెంచటానికి గాను పత్తి పండించే భూమిలో ఆహారేతర పంటలు పండే భూములలో ఆహారేతర పైరుల [illegible]

[illegible]

రములు ;

[illegible]

[illegible]

[ఇంకా ఉంది]

కస్తూరిబా స్మారకనిధి

స్మారకనిధి ధర్మకర్తల సమావేశం ౧ జూలైనాడు బొంబాయిలో జరిగింది. గాంధి మహాత్ముడు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. నిధినుండి ఉపయోగించి పల్లెటూళ్ళలో నుండే బాలబాలికల యొక్కయు, స్త్రీల యొక్కయు అభివృద్ధికొరకు మాత్రమే ఉపయోగించబడునని తీర్మానించబడినది.

ప్రవాసలో యూతద్దతిని గూడ అమలు పరచుటకు వ్యవధి లేదు. రైతులు విత్తనములు వేయుటకు ఆరంభించినారు. విస్తారమైన భూములలో ఆహారపంటలు పండవు. గనుక వాటిలో ఆహారేతర పంటలు సాగు చేస్తారు. వాటిలో అవియే బాగా పండుతవి. ఇట్టి ప్రాంతాలను భూముల [illegible]

[illegible]

[శేషం]

అనుభవచికిత్సాలయము

వ్రణచికిత్సలు

రాచపుండు, భగంధ్రము, నాసూరు, గండమాలలు మొండుట అంగిలిగండమాల కాటిలోపుండు ఇతరములగు పలు విధముల వ్రణచికిత్సలు చేయబడును.

మేహరోగ చికిత్సలు

ఘోక్తిని వరుసగడ్డలు సురుకు తెలుపు చట్టలు తక్కిన మేహధారణ సుభివ్యాధులకన్నిటికి స్త్రీపురుషులకు చికిత్సలు చేయబడును.

పద్మపురోగము ముక్కుకెల్ల పక్కలు పడుట చెవులచీము గువ్వగండమాల రోగములు బాగుపరుప బడును. రావుల చినకారు ఈచిరు నామాకు రండు

పొన్నకల్లు తిమ్మయ్య

శేషగిరిరావు కంపౌండు బస్టాండు దగ్గర మహబూబునగరుజిల్లా

ఈ లక్షణములు నీకున్నవా?

[illegible]

శ్రీయోగాశ్రమము మునులతోట

రేపల్లె తాలూకా గుంటూరుజిల్లా

చందా దారులకు గమనిక

మీకు మా కార్యాలయము నుండి జవాబు, అవసరమున్న జవాబి కార్డులు వ్రాయండి.

మీమీ కాయితుదూరముకావలెన్న మీ చందా నంబరుతో సహా వ్రాయండి.   ఇట్లు

గోలకొండ కార్యాలయము.



సన్‌లైట్ పరిశోధకుడు చెప్పుచున్నాడు . . .

"మురికితోనున్న బట్టలమీంద మురికిని తనంతట తానే పోగొట్టుటచేత దానికి స్వయముగా శుభ్రముచేయు నురుగని నబ్బుచేయు శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. సన్‌లైట్ సబ్బునందు బాలచురుకైన నురుగు కలదు. ఆ నురుగును బట్టలకు పట్టించిన అది మనకు శ్రమగలిగించక తెల్లగాచేయును. నాయొక్క తల్లియు, భార్యయు నాకు అనేక సారులు యిట్లు చెప్పియున్నారు."

సన్‌లైట్ సోప్

స్వయముగా పనిచేయు నురుగుగలది

ఇప్పుడు మైనపు కాగితంలో వచ్చుచున్నది

S. 65-33 TL   లివర్ బ్రదర్సుచే తయారు చేయబడినది

గోలకొండపత్రిక

Golkonda Patrika

Vol. 19 — No 19 | Published on every Monday and Thursday · Hyderabad-Dn. | 10—7—1944

Popular Paper reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

వేరిసెంగళము కవిత

చైనా దినోత్సవం

చైనా దినోత్సవము చేయవలెనని ని. రా. ఆంధ్రమహాసభ వారు ప్రకటించినారు, తెలుగులోను ఉర్దూలోను ప్రకటనలు చేసినారు. తెలుగువారికి రెండుభాషలున్నూ అవసర మనుకొన్నారేమో! ఆంధ్రమహా సభలో ఆంధ్రం మాయమౌతూఉంది, ఇదినాటికి తీసికట్టు నాగంభట్టూ అన్నట్లుంది. అందుచేత ఉర్దూకూడా అవసరమై వట్లుందికాని తెలుగు ఉర్దూనోటీసులలోని తోకలలో శాస్త్రలేదాఉంది తెలుగునోటీసులో ఈ వాక్యమున్నది.

"ఆట్టి చైనావీరులకు తమ ఆకుంఠిత సర్వతోముఖ ప్రతిఘటనా సంసిద్ధతను తెలియజేయుటకై మిక్కిలి సంఖ్యలో పాల్గొనండి"

ఈవాక్యం తర్జుమా ఉర్దూలో లేదు దీనిభావమేమి అనుకులేక!

ఏభాషలో సభ?

హైదరాబాదు నగరంలో స్వామీ రామానంద తీర్థగారు అధ్యక్షులు. ఇద్దరుసాయెబులు, ఒకమరాఠీ, ఒక కన్నడీ, ఈసభలో మాట్లాడినారు. అంటే సభ ఉర్దూలోజరిగింది అసలు జరింగాలేనోభను ఏర్పాటుచేసినవారు ఆంధ్రమహాసభ వారు.

ఏమర్థం?

తెలుగువాక్యం ఉర్దూలో లేదని తెలిపితిని కదా దానికేమిఅర్థము. శాస్త్రమైనా తెలుగుతెలిసిన వాన్ని అడుగండి, "చైనావీరులను అన్నిదిక్కులనుండి బాగా చచ్చేటట్లుగా యుద్ధంచేదానికి అందరున్నూ గుంపులుగుంపులుగా సభకు రావలసింది" అని దీనిఅర్థమౌకదా. "ఆకుంఠిత సర్వతోముఖప్రతిఘటనా సంసిద్ధత" అని అంబాచౌదా సమాస మేమో తెలిపినవారివలె వ్రాసినారు. చీనావారినిచంపేదానికి సభకు రమ్మంటున్నారే. ఇదేమన్యాయం! మనవారు జపానువారితో ఎప్పుడుకలిసినారు!! సభకు వచ్చేదానికి చీనావారు వచ్చినారో లేదో? వారుమాత్రం తెలుగునోటీసు కాకున్న అఖిల భారతభాష కాబోతున్న ఉర్దూనోటీసైన చదువుకోకుండా ఉంటారా? చదువుకొన్నతి క్షణం చచ్చేదానికి రెడీచూకువస్తారు. అసలు మనసభలోచావు దెబ్బలు తినవలసిన చీనావారు మన తెలంగాణాలో యెందరున్నారు? యెక్కువై మంది ఉన్నారేమో?

వ్యాకరణం

అయితే వ్యాకరణంతో చీనావారు చస్తారా, చావరులే. ఎందుకంటే పైలంబా సమాసంలో శాస్త్రచీనావారికి బ్రతికే అవకాశముంది "ప్రతిఘటనాసంసిద్ధత" అనారు ప్రతిఘటనశబ్దం స్త్రీలింగంకాదు అది నపుంసకలింగం, కావున చీనావారు బ్రదికిపోయినారు. లేకుంటే మన సన్యాసి స్వామిగారూ, కాద్రేముసాహెబు, ఆంధ్రోద్ధాట మరాఠీ వీరుల ఆ శాకలిని వారనేమిగతి పట్టించేవారో?

ఏమిసహాయం.

నల్లగొండజిల్లా ఆంకటను చీనాదినోత్సవం చేయుటకు సభలను ఏర్పాటుచేసి పెద్దపెద్ద తాలూక్దారుకు తెలిపినారు తాలూక్దారుసాహెబ్ మంచి హుషార్ మనిషిలాగా కనిపిస్తాడు ఆయన తిరుగా ఇట్లు వ్రాసినాడట "మీరు చీనావారికేవిధంగా సహాయంచేస్తారు? జపాను "మూర్ఖశమణ"ను ఏవిధంగా ప్రతిఘటిస్తారు. కాస్త తెలుపండి. మరిన్ని మీసభలో ఎవరెవరు మాట్లాడుతారు. వారి జాబితాపంపండి ఏమేమి మాట్లాడుతారు ఉపన్యాసాల సారాంశాలు పంపండి" ఈ విధంగా వ్రాసినారట.

అయితే తాలూక్దారుగారు ఈ కలికాలం మనిషిలాకనబడుతారు. మాది బుద్ధుడుపుట్టిన దేశమని వారెరుగరు. బుద్ధుడు కోపిస్తే ఎదుటివారు భస్మమావుతారని చీనావారిని ఎట్లా సహాయం చేస్తామో అవంతా వారికి తెలుపవలెనట! విచిత్రం!! యుద్ధరహస్యాలు ఎవరైనా తెలుపుతారా, తెలిపితే దేశరక్షణాశాసనం క్రింద మూడేండ్లు జెయిలు!!! ఇంతమాత్రం తాలూక్దారు గారి కెందుకు తెలియక పోయెను. మరిచీనాకుపంపిన వేళ చాంకేషేకుకేగాక ఆయన పత్నీకి కానిసిన్నీ యక్కడి నుండి తంతి పంపుతాము. ఆ వార్త

జపాను వారు వింటారు. అంతటితో జపానుకు "హడల్" పుట్టదా? ఈ చిన్నవిషయం తాలూక్దారు గారికి తెలుపవలెనా? కాకపోతే కొన్ని వందల రూపాయీలు వసూలుచేసి చీనాకు రవానా చేస్తారు, అయితే ఆ రూపాయీలు పనతీదలకు మన తెలంగాణాలలో చస్తున్న వారికి అవసరం లేదంటారా? అవన్నీ చొప్పకంటు సవాళ్లు, మంచిపనులకు వారు అడ్డం రావద్దండి, నల్గొండ తాలూక్దారుకు తెలుగు రాదనుకొంటాను. గులాం తెలంగీతో వారికేమిపని? తెలుగుపత్రంలో చీనావారిని సర్వతోముఖంగా ప్రతిఘటించవలెనని వ్రాసినది వారు అర్థముచేసికొని వుంటే ఏమిఆజ్ఞ యిచ్చేవారో యేమో? లేక నాకే తెలుగు రాక పొరబడ్డానో యేమో? శ్రీచిదిరెడ్డి వీరభద్రశర్మగారైనా కాశీ పోకముందే యీ సమాసానికి సరియైన అర్థమేమో తెల్పిపోతారని ప్రార్థిస్తున్నాను.

ఇత్తెహాదు అధ్యక్షుని ఎన్నిక

ను. ఘ. వ. నిజాంగారి హితబోధ

[మౌల్వీ బహదూర్ ఖానుగారు కటాలున మరణించగా వారిస్థానములో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ మజ్లిస్‌కు క్రొత్తఅధ్యక్షులను ఎన్నుకొనుటకు 3౦ అమర్దాదునాడు ఏర్పాటైయుండెను. అబుల్ హాసన్ సయ్యదలీగారున్నూ ఫజలేహు నీక అనువారున్నూ అభ్యర్థులైరి ఉభయపక్షాల వాదోపవాదాలు జరిగెను. తుదకు అబుల్ హాసన్ సయ్యదలీగారికి నూటాఇల్లరవోట్లు ఫజలేహు నేకుగారికి యాభై చిల్లరవోట్లువచ్చుటచే మొందటివారే గెలిచిరి. కాని తీవ్రవాదాలు తగ్గలేదు. ఇంకామించిపోయెను. అందుచేత ను.ఘ.వ నిజాం ప్రభువుగారు ౧౭-౧౦-౫౩ఫ, నాటి ఫర్మానాలో ఇట్లు వ్రాసినారు]

"అధ్యక్షుని యెన్నిక గడచినబుధవారమునాడు అధిక సంఖ్యాచేనిర్ణయమైపోయినందున ప్రస్తుతపరిస్థితులలో ఎక్కువగా ఇదెట్లు అదెట్లని వాదించుకొనుట తగదు పత్రికలలో చర్చలు చేయు నవసరమున్నూ లేదు. దానికి వీలుకూడా లేదు చీలికలు ఉత్పత్తి కాగూడదు. వాటిని ఆరికట్టంలెను. రెండవదేమనగా అధ్యక్షుని ఎన్నిక ఏటేటు జరుగును కదా. వీరవర్ష కార్యక్రమముపై చర్చలు జరుగును, కావునసంఘస్థ ఐకమత్యముగా జాతీయమైన కార్యములు సాగిపోవలెను, ఏవివాదములపై మృతుడు పనిచేసి రాష్ట్రములోపల, బయట తన పేరును వెలిగించియుండెనో ఆవివాదములపై పని సాగవలెను.

ఇంకొకసంగతి:—అనుకోకుండ సంభవించినవిషాదఘట్టమున మేము ఆతనిజీవితసహచారిణితో సానుభూతి కలిగియున్నాము. మరియు ప్రార్థన కూడ చేయుచున్నాము, ఏమనగా దంపతులు ఔన్నత్యమాగల వంశమునకు చెందినవారై యుండిరి.

మరేమంటే:— దైవము ఆతనికి ఆతడు చేసిన సత్యాగమునకు ప్రతిఫలము ప్రసాదించుగాక, ఏమనగా (ఆతడు) తనదేశముకొరకున్ను హమ్దుకొరకున్న ప్రాణము అర్పించుటయే కాదు మృతజీవుడైనాడు అతడెవడో చెప్పు? చరితార్థ యైన బహదర్ యార్జంగే!!

వైష్ణవ విద్యార్థి సభలు

వైష్ణవసంఘమువారి యాజమాన్యమున (బాగుగధులో) అసాఢ శు॥ ౧ మొదలు ౧౧ వరకు, సంఘము సంస్కృతి మరియు నాగరికతఆను విషయములపై పలువురు విద్యార్థుల ఉపన్యాసములు జరిగెను హిందూమహమ్మదీయ స్థానిక ప్రముఖుల తోడ్పాటువలన ఈ సభలు జయప్రదముగా జరిగినవి.

రూజువెల్టుకు చర్చిల్ ఖబర్దార్

అమెరికాధిపతిలేఖ మహాత్మునికి చేరలేదు

న్యూరిపబ్లిక్ న్యూయార్కు లోని డెయిలీమిరర్ అనే పత్రికలో ఇట్లు వ్రాసెను—

మహాత్మునికి, నేటికి ౧౨ నెలలక్రింద రూజువెల్టు ఒక సందేశాన్ని పంపియుండెను. అందుమిత్రరాజ్యాలతో తోడ్పడమని కోరియుండెను. ఇండియాకు రూజువెల్టుయొక్క ప్రత్యేక ప్రతినిధిహోదాలో వచ్చిన విలియం ఫిలిప్స్ ఈసందేశాన్ని మహాత్మునికి అందజేస్తానికోరగా వారు జైలులో ఉన్నారుగా అని యిండియాప్రభుత్వము సాకుపలికింది. అయినా ఫరవాలేదని ఫిలిప్సు పట్టుపట్టె అంగీకరించదు. మేమంగీకరించమని ప్రభుత్వము బదులుచెప్పింది—

౧౯౪౩ లో ఇదే ఫిలిప్స చర్చిల్ తో స్వయంగా (వాషింగ్టన్)లో మాట్లాడినాడు. కాని భారతదేశ విషయంలో మాత్రం ఎక్కువ కల్పించుకోలేకపోయినాడు—

ఆ తర్వాత రూజువెల్టు స్వయంగా చర్చిల్ తో మాట్లాడుతూ ఇండియావిషయంలో కొంచం మితత్వం చూపదుగా! అన్నాడు, ఇది విన్నతరికి విగించుకొని "నీసంగతి నీవుచూసుకో ఇంకోరి జోలికి ఎందుకొస్తావు ఖబర్దార్ అని గద్దించినాడు,

ఆరుపుకుపుల విధానాన్ని ఆనుసరించి అయుధలి సైన్యాన్ని పంపుతూవున్నాము, చర్చిల్ వైఖరి ఈ విధంగా వుండటంచూచి, ఇండియాలోఅమేరికా ప్రతినిధిని ఉంచటం వృథాయని ఫిలిప్స్ రూజువెల్టుతో చెప్పివేసినాడు,

ఇంకోవిషయం, మొదట సందేశంవచ్చినప్పుడు మహాత్ముడు నిర్బంధంలో వుండెను, గాని ఇప్పుడు బైటవున్నాడు, గనుక మళ్లీ రూజువెల్టు సందేశాన్ని పంపవచ్చు, అందుకు ప్రభుత్వం అడ్డు చెప్పకపోవచ్చు,

---

శ్రీ లక్ష్మణరాయ జయంతి

౧౯౩౮ జూలైౠ౯౮

గురువారం సా॥ ౬ 3౦ గంటలకు శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయభవనమున పైజయంతిని మనహైదరాబాదులోని ఆంధ్రభాషాసంస్థలన్నియూ జరుపుటకు నిశ్చయింపబడినది. అందుచేత హైదరాబాదులోని వివిధ గ్రంథాలయములు పత్రికాసంస్థలు, సారస్వత సంస్థలు ఇందుకొప్పక పాల్గొని కార్యమును విజయవంతము చేయ ప్రార్థన, కీ. శే. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు గారినిగూర్చి వినియుండని ఆంధ్రులుండరు. అంతసుప్రసిద్ధ ప్రతిభావంతుని జయంత్యుత్సవము గావించుట విద్యుక్తధర్మమునగా ఆంధ్రదేశమంతయూ ఎంచినజరుపుచున్నది. మనముగూడయీ భాగ్యకృత్యమునాయుత్సవమును జరుపుట అవసరము కావున అన్నిసంస్థలును మాకెంతయు ప్రోత్సాహము కలిగింతురని కోరిక.

నిజాంరాష్ట్రము జిల్లాలలోని యితరసారస్వత సంఘములును ఇట్లే పైయుత్సవము జరిపి కీర్తిశేషుల కృతజ్ఞతను తెల్పవలయునని హెచ్చరించుచున్నాము.

ఇట్లు

నిజాంరాష్ట్రఆంధ్ర సారస్వత పరిషత్తు విజ్ఞాన వర్ధినీ పరిషత్తు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము.

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుని పాడె

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షునిస్థానికి ఎన్నికలు జరిగెను, అబుల్ హాసన్ సయ్యదలీగారు అధిక సంఖ్యాంకులచే ఎన్నుకొనబడిరి, వీరి ఎన్నికను నిరసించువారు, వెంకట్పురా మహల్లానుండి, ఒక సాడెనుతీసిరి, సుమారు ౩,౦౦౦ వందమంది వెంట వుండి ఎదతఊరేగింపు "మౌల్వీసాహెబ్ కా జనాజా" (మవుల్వీగారి పాడె) అని వ్రాసిన బట్టపాడెకు ఒకట్టబడియుండెను, పత్తరుగట్టి గుండా అఫ్జలుగంజ్ వరకూ పోలీసులు ఆపిరి, పాడెను లాగివేసి చేసికొనిరి, పాడెను మోయుచున్న వారి జమాఖతు తీసికొని విడిచిపెట్టిరి, పోలీసు ఎవ్వరిని చాలాన్ చేస్తారని తెలియుచున్నది, ఈ యుద్ధము ఉధృతమైతే ఎవ్వరి పాడెకొమ్మ వారి (అబుల్ హాసన్ సాహెబు) సఫాయి సాక్షిగా పిలువబడతారని కూడా తెలియుచున్నది. (ఉర్దూన్యూస్)

Printed and Published by S. Ramakrishna ... Hyderabad-Dn Editor S. Prasad ...